రాగం : ముఖారి రాగం

తాళం :

రచన : అన్నమయ్య

సంగీతం :

గానం :

# 177. బ్రహ్మ కడిగిన

ప॥ బ్రహ్మ కడిగిన పాదము

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానె నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానె నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము

చ॥1 చెలగి వసుధ గొలిచిన నీ పాదము

బలి తల మోపిన పాదము

చెలగి వసుధ గొలిచిన నీ పాదము

బలి తల మోపిన పాదము

తలకగ గగనము తన్నిన పాదము

బలరిపు గాచిన పాదము

తలకగ గగనము తన్నిన పాదము

బలరిపు గాచిన పాదము

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానె నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము

చ॥2 కామిని పాపము కడిగిన పాదము

పాము తలనిడిన పాదము

కామిని పాపము కడిగిన పాదము

పాము తలనిడిన పాదము

ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము

పామిడి తురగపు పాదము

ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము

పామిడి తురగపు పాదము

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానె నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము

చ॥3 పరమ యోగులకు పరి పరి విధముల

పరమొసగెడి నీ పాదము

పరమ యోగులకు పరి పరి విధముల

పరమొసగెడి నీ పాదము

తిరువేంకటగిరి తిరమని చూపిన

పరమ పదము నీ పాదము

తిరువేంకటగిరి తిరమని చూపిన

పరమ పదము నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానె నీ పాదము

బ్రహ్మ కడిగిన పాదము